మణుగూరు టౌన్: హోలీ వేడుకల్లో రేగా, కాంతారావు, నాయకులు, భద్రాచలం: వేడుకల్లో ఐటీడీఏ పీవో సతీమణి మనీషా, అశ్వారావుపేట: వేడుకలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కరకగూడెం: చిన్నారుల సందడి

చర్ల: సంబురాల్లో చిన్నారులు

చెమ్మకేళిర హోలీ..

జిల్లా వ్యాప్తంగా రంగుల పండుగ వేడుకలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరూ శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 'హోలీ హోలీర రంగ హోలీ.. చెమ్మకేళిర హోలీ..', కొట్టు కొట్టు కొట్టు.. రంగుదీసి కొట్టు.. రంగులోనే లైఫ్ ఉందిరా..' అంటూ డీజే పాటలు పెట్టుకొని స్టెప్పులేశారు. తీరొక్క రంగులను తీసుకొని ఒకరిపై మరొకరు చల్లుకుంటూ వేడుకలు జరుపుకున్నారు. పలు గ్రామాల్లో గురువారం రాత్రే కామదహనా న్ని నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచే రంగుల పండుగ వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. రంగు నీళ్లు చల్లుకుంటూ ఆడిపాడారు. కొన్ని ప్రాంతాల్లో డీజే పాటలకు మహిళలు, యువతీ యువకులు నృత్యాలు చేశారు. మధ్యాహ్నం వరకు కొనసాగిన హోలీ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

నమస్తే నెట్‌వర్క్, మార్చి 14

మణుగూరు టౌన్: వేడుకల్లో చిన్నారులు

పినపాకలో..

పర్ణశాలలో:

దుమ్ముగూడెం: వేడుకలో సీఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది,

బూర్గంపహాడ్: తాళ్లగొమ్మూరులో..

టేకులపల్లి: వేడుకలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు రూరల్‌లో..

అశ్వారావుపేట టౌన్‌లో..

అశ్వారావుపేట రూరల్‌లో..

చండ్రుగొండలో..

దమ్మపేటలో..

ములకలపల్లిలో..

చుంచుపల్లిలో..

జూలూరుపాడులో..

పాల్వంచ రూరల్‌లో..

రామవరంలో..

'డయల్ యువర్ డీఎం'కు స్పందన



ప్రయాణికులతో మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం తిరుపతి

భద్రాచలం, మార్చి 14: ఆర్టీసీ భద్రాచలం డిపోలో శుక్రవారం డిపో మేనేజర్ తిరుపతి నిర్వహించిన 'డయల్ యువర్ డీఎం'కు ప్రయాణికులు స్పందించారు. ప్రయాణికుల ప్రశ్నలకు డీఎం సమాధానాలిచ్చారు. బూర్గంపహాడ్ బస్టాండ్‌లో టైం టేబుల్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేయాలని పల్లం చందు అనే ప్రయాణికుడు కోరారు. త్వరలోనే ఏర్పాటు చేస్తామని డీఎం చెప్పారు. చర్ల రూట్‌లో కుదునూరు స్టేజీ వద్ద బస్సులు ఆపడం లేదని, లాస్ట్ బస్సు భద్రాచలం నుంచి రాత్రి 7.30 గంటలకు కాకుండా 8.15 లేదా 8.30 గంటలకు బయలుదేరేలా చూడాలని కృష్ణ అనే ప్రయాణికుడు విజ్ఞప్తి చేశారు. కుదునూరు స్టేజీలో బస్సు ఆగేలా చూస్తామని, బస్సు బయలుదేరే వేళను మార్చాలన్న సూచనను పరిశీలిస్తామని డీఎం చెప్పారు.

సూర్యకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

సూర్య భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్, మార్చి 14: మండలంలోని సారపాక గ్రామానికి చెందిన అల్యామి నియం శ్రీనివాస్ కుమారుడు ముంతా సూర్య ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత శుక్రవారం ఆయన నివాసానికెళ్లి సూర్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గోనె దారుగా, కొనకంచి శ్రీను, సోము లక్ష్మీచైతన్యరెడ్డి, బెజ్జంకి కనకాచారి, భూక్యా కృష్ణ, ఆంజనేయులు, పంగి సురేశ్ తదితరులు ఉన్నారు.

రేపు నెలనెలా వెన్నెల

ఖమ్మం, మార్చి 14: ఈ నెల 16వ తేదీ ఆదివారం నెలనెలా వెన్నెల 92వ కార్యక్రమం ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6గంటలకు ఉంటుందని నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్‌రావు, కే. దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, నామా లక్ష్మీనారాయణ, వేముల సదానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛ నాటిక ప్రదర్శన, నటరాజ నాట్యనికేతన్ ఆచార్య మాధవరావు ఆధ్వర్యంలో చిరంజీవి నామ ప్రణవిక నాట్యం, అభినయ రుద్ర నాట్యాలయం నాట్య గురువు ఫనీల్ కణతాల శిష్య బృందంతో భరత నాట్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్నా నాగేశ్వరరావు, ఆత్మీయ అతిథులుగా మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ళ ప్రవీణ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వెచ్చా రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు, పుర ప్రముఖులు, కళాకారులు, కళాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నిరుపయోగంగా వీధి వ్యాపారుల షెడ్లు

పట్టణంలోని 20వ వార్డులో నిల్మించిన షాపులు, పట్టణంలోని 36వ వార్డులో నిల్మించిన షెడ్లు

కొత్తగూడెం అర్బన్, మార్చి 14 : కొత్తగూడెం పట్టణంలోని వీధి వ్యాపారుల షెడ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. దీంతో రూ.లక్షల ప్రజాధనం వృథా అవుతున్నది. వివరాల్లోకెళ్తే.. రోడ్ల వెంట వ్యాపారాలు నిర్వహించుకునే వారి గత ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి షెడ్లను నిర్మించింది. కానీ ప్రస్తుతం వారు వాటిని ఉపయోగించుకోకపోవడంతో నిరుపయోగంగా మారిపోయాయి. అంతేకాక వారు మళ్లీ రోడ్లపైనే వ్యాపారం చేస్తుండడంతో పట్టణంలోని ప్రధాన రోడ్లు ఎంజీ రోడ్డు, సూపర్‌బజార్ నుంచి హేమచంద్రపురం వెళ్లే రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

లక్షల ప్రజాధనం వృథా :

గత కేసీఆర్ ప్రభుత్వం పట్టణ ప్రగతి నిధుల ద్వారా

కొత్తగూడెంలో రూ.లక్షల ప్రజాధనం వృథా

ప్రధాన రోడ్లపై పెరుగుతున్న ట్రాఫిక్ ఇక్కట్లు

పట్టణంలోని 20వ వార్డులో రూ.30 లక్షలతో 22 షెడ్లు, 36వ వార్డులో రూ.35లక్షలతో సుమారు 50షెడ్లను వీధి వ్యాపారుల కోసం నిర్మించింది. కానీ గత రెండు సంవత్సరాలుగా వీటిని సంబంధిత అధికారులు వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో ఇవి అలంకారప్రాయంగా మారాయి. ఒక్క 20వ వార్డులో నిర్మించిన 22 షాపుల్లో 5షాపులు మాత్రమే వ్యాపారులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన షాపులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇక 36వ వార్డులో నిర్మించిన షెడ్లన్ని ఖాళీగానే ఉండి పశువులకొట్టంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి వ్యాపారుల కోసం కేటాయించిన షెడ్లను వ్యాపారులకు కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని, ట్రాఫిక్ జామ్ నుంచి పట్టణవాసులకు ఉపశమనం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకొస్తాం

వీధి వ్యాపారుల కోసం కేటాయించిన షెడ్లను పరిశీలించి వాటిని వినియోగంలోకి తీసుకొస్తాం. రోడ్ల వెంట వ్యాపార కార్యాకలాపాల నిర్వహించుకునే వారి కోసమే వీటిని నిర్మించాం. అర్హులందరికీ ఈ షెడ్లను కేటాయించి సజావుగా కార్యాకలపాలు నిర్వహించుకునేలా చర్యలు చేపడుతాం.

- సుజాత, కొత్తగూడెం ఇన్‌చార్జి కమిషనర్

కేయూ దూరవిద్య ప్రవేశాలకు 25వరకు గడువు

ఖమ్మం, మార్చి 14 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్(గతంలో ఎస్‌డీఎల్‌సీఈ)లో 2024-25 విద్య సంవత్సరానికి రెండోవిడత డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి.గోపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం జనరల్, కంప్యూటర్స్, బీబీఏ, బీఎస్సీ మ్యాథ్స్, బ్యాచలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పీజీ కోర్సుల్లో ఎంఏ తెలుగు, ఇంగ్లిష్, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్‌మెంట్, సోషియాలజీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎంకామ్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎన్విరాన్మెంట్ సైన్స్, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, డిప్లొమా కోర్సులతోపాటు మొత్తం 43కోర్సుల ప్రవేశాలకు ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వాటిని స్వీకరించనున్నట్లు తెలిపారు. ఫీజు, అర్హతలు తదితర వివరాలకు అధ్యయన కేంద్రం సెల్ నెంబర్ 9849250633, 8008811998, కేయూ దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్ ఎస్‌డీఎల్‌సీఈకేయూ.కో.ఇన్‌లో సంప్రదించాలని వివరించారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

సత్తుపల్లిటౌన్, మార్చి14: పట్టణంలోని ద్వారకాపురం 7వ లైన్‌లో గల శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి శ్రీపాదు వసంత్, సునీత కుటుంబ సభ్యులు శుక్రవారం ఆలయ నిర్మాణ బాధ్యులకు రూ.1,11,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జునశర్మ, వందనపు సత్యనారాయణ, గ్యాస్ ప్రతిష్ఠ కమిటీ చైర్మన్, దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, చైర్మన్ సోమిరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ కక్షపూరితమే..

బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

మణుగూరు టౌన్, మార్చి 14 : అసెంబ్లీ సమావేశాల నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం కక్షపూరితమేనని, ఇది ముమ్మాటికీ చీకటి రోజు అని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ దుర్మార్గమైన చర్య అని, ఆయనను సస్పెండ్ చేయడం అంటే ప్రజా గొంతుకను నొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. దీనిని నిరసిస్తూ ఈరోజు, రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకత్వం పిలుపునిచ్చిందని, ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి ఒక కనువిప్పు కలిగించేలా చేయాలని రేగా కోరారు.

హోలీ రోజే నామకరణం

లోక్యాతండాలో ప్రత్యేకం

మూడ్రోజుల హోలీ వేడుకలు ప్రారంభం

లోక్యాతండాలో కోలాటం చేస్తున్న గిరిజనులు

కూసుమంచి, మార్చి 14 : హోలీ అనేది ఒక్క రోజు జరుపుకునే పండుగే. కానీ ఇక్కడ మాత్రం మూడు రోజులపాటు జరుపుకుంటారు. గత సంవత్సరం హోలీ నుంచి ఈ సంవత్సరం హోలీ వరకు ఆ తండాలో పుట్టిన పిల్లలందరికీ ఈ హోలీ వేడుకల్లో మాత్రమే నామకరణం చేస్తారు. ఇదే ఇక్కడి ప్రత్యేకత. ఇక్కడ జరిగే వేడుకలను చూసేందుకు చుట్టుపక్కల తండాలు, గ్రామాల నుంచి కూడా వేలాదిగా ప్రజలు తరలివస్తారు. ఆ ప్రత్యేకత కలిగిన గ్రామమే లోక్యాతండా. కూసుమంచి మండలంలో ఉన్న ఈ గ్రామంలో శుక్రవారం సాయంత్రం హోలీ వేడుకలు మొదలయ్యాయి. మూడు రోజుల వేడుకల్లో భాగంగా ఈ తండాలో గడిచిన ఏడాది కాలంలో జన్మించిన పిల్లలందరికీ శనివారం నామకరణం చేస్తారు. ఇందులో భాగంగా తండాలో ఈ ఏడాదిలో పిల్లలు పుట్టిన ఇంటికి వెళ్లి కోలాటం వేస్తారు. రెండో రోజు డూండ్ ఆడి కామదహనం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మూడోరోజు రంగుల పండగ జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఉద్యోగులు ఈ మూడు రోజులు స్వగ్రామంలో జరిగే వేడుకలకు హాజరవుతారు.

రైతుకు పాము కాటు

మధిర (చింతకాని), మార్చి 14: చింతకాని మండల కేంద్రానికి చెందిన రైతు దరిపల్లి వెంకటేశ్వర్లు పాముకాటుకు గురయ్యాడు. తాను సాగు చేసిన వరిపొలంలో శుక్రవారం ఎరువులు చల్లుతుండగా అతడిని పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు టౌన్, మార్చి 14: ఎమ్మెల్సీ, టీబీజీకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని మణుగూరులోని అమ్మా, నాన్న వృద్ధాశ్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం జన్మదిన వేడుకలు నిర్వహించారు. వృద్ధులకు చీరెలు పంపిణీ చేసి మణుగూరులోని వందపడకల ఆస్పత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగెల్లి వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్, బంగారి పవన్ కుమార్, ముకేస్, కోనా వెంకటేశ్, పడ్డం శ్రీనివాస్, వినోద్, కటారి ప్రసాద్, నాగరాజు, రేవన్, ఎనిక ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

గోటి తలంబ్రాలతో భద్రాచలానికి పాదయాత్ర

గోటి తలంబ్రాలతో భద్రాచలానికి కాలినడకన వెళ్తున్న భక్తులు

బూర్గంపహాడ్, మార్చి 14: మండలంలోని సారపాక శ్రీదాసాంజనేయస్వామి ఆలయ కమిటీ, సారపాక గాంధీనగర్‌లో శ్రీకృష్ణ మందిరం సేవాసమితి బృందం ఆధ్వర్యంలో గోటి తలంబ్రాలు వలిచి శ్రీరామనవమి నాడు రాములోరి తలంబ్రాల్లో కలిపేందుకు వాటిని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సమర్పించేందుకు శుక్రవారం భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు ఏనుగు వెంకటరెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి, మదమంచి సతీష్, గోవిందరెడ్డి, మోహనరావు, ఆలయ పూజారి వెంకటేశ్వర్లు, శ్రీకృష్ణ మందిరం సభ్యులు గల్లా నాగభూషయ్య, ఆలయకమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామాలయం యాప్ ఆవిష్కరణ

యాప్ ఆవిష్కరిస్తున్న ఆలయ ఈవో రమాదేవి

భద్రాచలం, మార్చి 14: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సమాచారాన్ని ఎప్పటికప్పుడు భక్తులు తెలుసుకునేలా రూపొందించిన 'భద్రాచల టెంపుల్ ఇన్ఫర్మేషన్ యాప్'ను శుక్రవారం చిత్రకూట మండపంలో కార్యనిర్వహణాధికారి(ఈవో) రమాదేవి ఆవిష్కరించారు. విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. భద్రాచలం దేవస్థానంలో ప్రతి కార్యక్రమ సమాచారాన్ని భక్తులకు చేరవేసేలా ఆన్‌లైన్ మొబైల్ యాప్ రూపొందించినట్లు చెప్పారు. భద్రాచలం టెంపుల్ రూట్ మ్యాప్, పర్ణశాల టెంపుల్ రూట్ మ్యాప్ తదితర సమాచారమంతా ఇందులో ఉందని వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవానీకృష్ణ, ఈఈ రవీందర్, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసం.. ప్రజల్లో కోపం

మాట్లాడుతున్న మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేట రూరల్, మార్చి 14: ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్‌పై, రేవంత్ సర్కారుపై ప్రజలు తీవ్ర కోపంతో ఉన్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని పాత మామిళ్లవారిగూడెం గ్రామంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రజావ్యతిరేకతతో ప్రభుత్వం భయపడుతున్నదని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు వెనుకాడుతున్నదని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సరే.. సమన్వయంతో సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ సర్కార్ మోసాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నాయకులు జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, సంకా ప్రసాద్, మందపాటి రాజమోహన్‌రెడ్డి, జుజ్జూరి వెంకన్నబాబు, తాండ్ర యుగంధర్, వన్నం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అశ్వారావుపేట, మార్చి 14: మండలంలోని తిరుమలకుంట గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల తెలిపిన వివరాలు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం టి.గంగన్నగూడెం గ్రామస్తుడు కొర్సా సత్తిబాబు(35), జంగారెడ్డిగూడెం మండలం చల్లావారిగూడెం గ్రామస్తుడు మాదాసు శ్రీను కలిసి శుక్రవారం అశ్వారావుపేట మండలం తోగ్గూడెంలో వివాహ వేడుకకు బైక్‌పై వచ్చి, తిరుగు ప్రయాణమయ్యారు. తిరుమలకుంట గ్రామ సమీపంలో ఎదురుగా.. ములకలపల్లి మండలం పొగళ్ళపల్లి గ్రామస్తుడు అమరవరపు మనోహర్ బైక్ వస్తున్నది. ఇవి రెండూ ఢీకొన్నాయి. కొర్సా సత్తిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మాదాసు శ్రీను, అమరవరపు మనోహర్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద స్థలాన్ని ఎస్సై యయాతి రాజు పరిశీలించి, వివరాలు సేకరించారు. సత్తిబాబు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించారు. కేసును ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశానికి ఆహ్వానం

దమ్మపేట, మార్చి 14: ప్రభుత్వ గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని(బాలురు), కాచనపల్లి(బాలికలు)లో వచ్చే విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి దమ్మపేట, అశ్వారావుపేట మండలాల స్థాయి బ్యాటరీ టెస్ట్ ఈ నెల 17న మండలంలోని అంకంపాలెం పాఠశాలలో ఉంటుంది. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలతో హాజరుకావచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 31 నాటికి 9 నుంచి 11 ఏళ్ల మధ్య వయసు ఉండి, ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు.